


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 03 డిసెంబర్ 2025

పేజీలు - 08




# నిర్వాసితుల పరిహారం..
# పరిహాసమేనా?

కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్

గండికోట ప్రాజెక్టులో పూర్తి స్థాయి నీటిని నిల్వ చేస్తున్నారు. కానీ ఇంత వరకు ఆ ప్రాజెక్టు ముంపు నిర్వాసితులకు మాత్రం పరిహారం పూర్తి స్థాయిలో విడుదల చేయలేదు. గత వైసీపీ ప్రభుత్వం పరిహారం చెల్లింపులో చేతులెత్తేయంగా ప్రస్తుత ప్రభుత్వంపై బాధితులు భారీ ఆశలు పెట్టుకున్నారు. కానీ కొంత కాలయాపన జరుగుతోంది. ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నా నిధుల లేమితో పరిహారం అందడం లేదు. ఫలితంగా రూ.454 కోట్ల విడుదల జీవోలకే పరిమితమైంది. త్వరలో మరోసారి ఎమ్మెల్యే నేతృత్వంలో సీఎం చంద్రబాబు నాయుడును కలవాలని బాధితులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్ళినట్లు తెలుస్తోంది.



(ఫైల్ ఫోటో..)

- జీవోలకే పరిమితమైన రూ.454 కోట్లు
- తీవ్రంగా ప్రయత్నిస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి
- అయినా ప్రభుత్వ స్థాయిలో ఎందుకో జాప్యం..
- నేరుగా సీఎం చంద్రబాబును కలిసేందుకు నిర్వాసితుల నిర్ణయం?

2 పేజీలో

మరోసారి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి నేతృత్వంలో సీఎం చంద్రబాబు నాయుడును నేరుగా కలవాలని నిర్వాసితులు ప్రయత్నాలు మొదలు పెట్టారు.



వైస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటే

## గ్రామ కమిటీలతోనే సాధ్యం

### ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



మైదుకూరు, మేజర్‌న్యూస్: వైస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటే గ్రామ కమిటీలతోనే సాధ్యమని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి తెలిపారు. మైదుకూరు పట్టణంలోని ఎస్సిఆర్ కళ్యాణమండపంలో మంగళవారం గ్రామ, మున్సిపల్ వార్డు కమిటీల నియామక అవగాహన సమావేశం మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వైసిపి అధికారంలోకి రావడానికి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి వేసిన పునాదులు కారణమన్నారు. తర్వాత వైఎస్ జగన్ సుపరిపాలన అందించారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. 18 మాసాల్లో ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వలేని పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉందన్నారు. గ్రామ అనుబంధ ..మిగతా 2పేజీలో

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

## పులివెందుల హాస్టల్ వ్యవస్థపై సమీక్ష



2లో

పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందులలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో మంగళవారం పులివెందుల నియోజకవర్గానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విభాగాల మొత్తం 22 హాస్టల్ వార్డెన్లతో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో హాస్టళ్లలో అందిస్తున్న ఆహార నాణ్యత, ఆహార పట్టిక అమలు, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల భద్రత, శుభ్రత, వసతి సౌకర్యాలు వంటి అంశాలపై వివరాలు సేకరించారు. విద్యార్థుల సంక్షేమ విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి

కృష్ణా జలాలకు

## జల హారతి

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



దువ్వూరు, మేజర్‌న్యూస్: చంద్రన్న బీమా టీడీపీ కార్యకర్తలకు ధీమా అని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో మర్రెల గురివిరెడ్డి మరణించడంతో టీడీపీ సభ్యత్వ నమోదులో భాగంగా ఐదు లక్షల రూపాయల బీమా చెక్కును మృతిని కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. ..మిగతా 2పేజీలో

చారిత్రక వైభవాన్ని చాటేలా..

## గండికోట ఉత్సవాలు!

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి
- సాస్కి పథకం ద్వారా చేపట్టిన ప్రాజెక్టు పనుల పరిశీలన



కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్: జిల్లా పర్యాటక, చారిత్ర, సాంస్కృతిక వైభవాన్ని దేశం నలు దిక్కులా చాటేలా.. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని అలాగే సాస్కి పథకం ద్వారా గండికోట పర్యాటక కేంద్రానికి ప్రపంచ స్థాయిలో కీర్తిని ప్రతిబింబించేలా అభివృద్ధి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం గండికోట ఉత్సవాల ఏర్పాట్లు, సాస్కి పర్యాటక అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గండికోట పర్యాటక క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ, ఏపిటిడిసి అధికారులు, కాంట్రాక్టు ..మిగతా 2పేజీలో

## అర్హులందరికీ సంక్షేమం

### ప్రజాదర్బార్‌లో - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



5లో

# పరిహారం..పరిహాసమేనా?

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో ప్రధాన నీటి ప్రాజెక్టు గండికోటలో ప్రస్తుతం 26.313 టీఎంసీల నీరు నిల్వ ఉంది. అంటే ప్రాజెక్టు సామర్థ్యంలో 98 శాతం. ప్రాజెక్టు పూర్తిస్థాయి వినియోగంలోకి వచ్చినా నిర్వాసితులకు పరిహారం చెల్లింపు విషయంలో మాత్రం తీవ్ర జాప్యం జరుగుతోంది. ఏళ్ళతరబడి కాలయాపన సాగుతోంది. ప్రస్తుతం నిర్వాసితులకు విడుదల చేయాల్సిన రూ.454 కోట్ల నిధులు జీవోల్లో కనిపిస్తూ ఊరిస్తూనే ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేస్తున్నట్లు 2023 జూలైలో జీవో ఇచ్చి నిధులు విడుదల చేయకుండానే చేతులెత్తేసింది.

ఈ జీవో ప్రకారం మొదటి విడత 14 ముంపుగ్రామాలకు అదనపు పరిహారం కింద 9,096 మంది నిర్వాసితులకు ఒక్కొక్కరికి రూ.3,25,000 చొప్పున రూ.295.62 కోట్లు విడుదల చేయనున్నట్లు అందులో పేర్కొన్నారు. రెండో విడత 8 గ్రామాల్లో పెండింగ్ ఉన్న 578 మంది నిర్వాసితులకు రూ.59.3 కోట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కొండాపురం సప్లిమెంటరీ జాబితా కింద 547 మంది నిర్వాసితులకు రూ.53.86 కోట్లు ఇచ్చేందుకు అంగీకరిస్తూ జీవో విడుదల చేశారు. అదే విధంగా మొదటివిడత 14 ముంపు గ్రామాల్లో పూర్తిగా పరిహారం అందని నిర్వాసితులకు రూ.46.77 కోట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. మొత్తం 22 గ్రామాలకు పరిహారం కింద 18,204 నిర్వాసిత కుటుంబాలకు రూ.454 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించినట్లు జీవోలో స్పష్టం చేశారు. అంతవరకు బాగానే ఉన్నా ఎన్నికల నోటిఫికేషన్, తదితర కారణాలతో కనీసం పైసా కూడా నిధులు విడుదల చేయకుండా గత ప్రభుత్వం చేతులెత్తేసింది. ఎన్నికల్లో ఈ పరిహారం విడుదలపై కూటమి, వైసీపీ నేతలు హామీలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూడా కాలయాపన జరుగుతూనే ఉంది. కానీ నిధుల విడుదల కోసం స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తూనే ఉన్నారు. అనేక పర్యాయాలు సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళారు. సీఎం నుంచి హామీ పొందారు. నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల ప్రాజెక్టును సందర్శించిన సమయంలో బాధితులతో నేరుగా మాట్లాడి త్వరలోనే పరిహారం విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కానీ ఇంకా పరిహారం విడుదల కాలేదు.

మరోవైపు టీడీపీ నియోజక వర్గ ఇంఛార్జి సి.భూపేష్ రెడ్డి సైతం బాధితుల సమస్యను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళారు. మంత్రి నారాలోకేష్ కు వినతిపత్రం సమర్పించారు. 18,204 మంది నిర్వాసితులకు రూ.454 కోట్ల పరిహారం విడుదల చేయాలని కోరారు. కానీ జాప్యం జరుగుతోంది.

**మరోసారి సీఎం దృష్టికి సమస్య..**

తమ పరిహార విషయంపై మరోసారి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి నేతృత్వంలో సీఎం చంద్రబాబునాయుడును నేరుగా కలవాలని నిర్వాసితులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇటీవల ప్రత్యేకంగా సమావేశమైన బాధితులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి, టీడీపీ నాయకుడు భూపేష్‌కు తెలిపినట్లు సమాచారం. వారి నుంచి సానుకూల సంకేతాలు రాగానే సీఎంను కలిసి తమ గోడు వెళ్ళబోసుకోవాలని బాధితులు ప్రయత్నిస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ రూ.454 కోట్ల పరిహారం చెల్లింపు మాత్రం పరిహాసంగా మారింది.

## వైస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటే గ్రామ కమిటీలతోనే సాధ్యం


(మొదటి పేజీ తరువాయి)



విభాగాలు కమిటీలను చిత్తశుద్ధితో ఏర్పాటు చేయాలని. పార్టీ కోసం కష్టపడే వారినే కమిటీల్లో ఉండేలా చూడాలన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను ఎత్తేయడం వల్ల విద్యార్థులు పేద ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒక రూపాయి కూడా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వడంలేదని దానివల్ల ఉద్యోగాలు పొందలేకపోతున్నారన్నారు. పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో వైఎస్ఆర్సిపి అభిమానులను సభ్యులుగా చేర్చాలని సూచించారు. ఈనెల 19 నాటికి కమిటీల ఏర్పాటు పూర్తవుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలతో అధికారంలోకి రావచ్చని నిర్లక్ష్యంగా ఉండకూడదని మన కష్టం వల్లనే అధికారంలోకి రావాలని అన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక కార్యకర్తలను ముందు వరుసలో పెట్టి పాలన సాగిస్తారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి మాట్లాడుతూ బంధు ప్రీతికి అవకాశం లేకుండా పార్టీకి కష్టపడిన వారినే నియమించాలన్నారు. కోటి సంతకాల సేకరణలో కార్యకర్తలు బాగా కష్టపడ్డారని కితాబిచ్చారు. రాబోయే రోజుల్లో గ్రామ కమిటీల ఆమోదంతోనే పార్టీ పదవులు అందుతాయన్నారు. అనంతరం పార్లమెంటు పార్టీ పరిశీలకులు వజ్రా భాస్కర్ రెడ్డి కమిటీల నియామకం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తిరుపాల్ రెడ్డి, ఆర్ వి సుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి, నెట్లపల్లి శివరాం, రాఘవరెడ్డి, మురళీమోహన్ రెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి ,శేఖర్ రెడ్డి ,సుబ్బారెడ్డి, శాంతరాజు, మదీనా దస్తగిరి, జ్వాలా, అన్ని మండలాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాలకు జల హారతి ఇచ్చిన ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలకు సభ్యత్వ నమోదు ప్రతి కుటుంబానికి భరోసాని తెలిపారు. కార్యకర్తలకు టిడిపి ఎప్పటికీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎస్ఆర్-1 తెలుగు డ్యాం దగ్గరికి వెళ్లి నీటిని పరిశీలించారు. అక్కడ అందరితో కలిసి జలహారతి ఇచ్చారు. ఈసారి వర్షాలు సకాలంలో రావడంతో జలాశయాలన్నీ నిండుకుండలా మారాయి అన్నారు. దీంతో పంటలకు బాగా కాలం కలిసి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు .ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు బట్టి చూస్తే ఎండాకాలం వరకు నీటికి ఎలాంటిడోకాలేదని తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని మంచి పంటలను సాగు చేసి చేతినిండా ఆదాయం పొందాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు టౌన్ టీడీపీ ఇంచార్జి పాపినేని రాంబాబు, దువ్వూరు ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ పోలు రామ మోహన్ రెడ్డి, కేసీ కెనాల్ నీటి సంఘం చైర్మన్ కోనేటి హరినాథ్, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆశీర్వాదం,టిడిపి నాయకులు తాహిర్ హుస్సేన్,పి. ప్రతాప్ నాయుడు, వెంకటసుబ్బయ్య నాయుడు, శెట్టి నాగరాజు యాదవ్, గంగి రెడ్డి గారి భాస్కర్ రెడ్డి, అందే శ్రీనివాసులు, భూమిరెడ్డి జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## చారిత్రక వైభవాన్ని చాటేలా.. గండికోట ఉత్సవాలు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గండికోట పర్యాటక కేంద్రం అభివృద్ధి పథకంలో భగంగా చేపట్టే అన్ని రకాల పనులకు సంబంధించిన నిర్వహణ పనులను, మ్యాపులను, డిజైన్లను పరిశీలించి పలు సూచనలు, సలహాలను అందించారు. పనుల నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా.. అన్ని రకాల పర్యటన ప్రాజెక్టులను చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రాల్లో క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కోసం ప్రత్యేక సహకారం అందించే సాస్కి పథకం ద్వారా.. గండికోట పర్యాటక కేంద్రంలో సుసంపన్నమైన కోట మరియు గార్జ్ అనుభవాన్ని పర్యాటకుల సొంతం చేసే దిశగా.. జిల్లా యంత్రాంగం పర్యాటక శాఖ ద్వారా అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు.

జనవరి నెల మొదటి వారంలో ప్రారంభం కానున్న గండికోట ఉత్సవాలను జిల్లా పర్యాటక, చారిత్ర, సాంస్కృతిక వైభవాన్ని దేశం నలు దిక్కులా చాటేలా దేశం నలుమూలలా విస్తరింపజేసేలా కొన్ని ప్రధాన్యమైన పనులను త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతోందన్నారు. ఉత్సవాలకు మునుపే పూర్తి కావాల్సిన పలు ముఖ్యమైన పనులను పరిశీలించి.. ఎంట్రన్స్, వెలివేషన్, పార్కింగ్, అమినిటీ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎపిటిడిసి ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్సల్టెంట్ లను ఆదేశించారు.

ఏపీ టూరిజం కార్పొరేషన్ తో ఏపీలో అమలు చేస్తున్న టూరిజం పాలసీలో భాగంగా పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హొదా కల్పిస్తున్నామన్నారు. గండికోట ప్రాంతాన్ని సాస్కీ పథకం ద్వారా రూ.79 కోట్లతో అభివృద్ధి చేసి అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే పర్యాటకులు బస చేసేలా స్టార్ హొటళ్లు, ఇతర ఆకర్షణీయమైన నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందన్నారు. పర్యాటకులకు సంతృప్తికరమైన అనుభూతిని అందించేందుకు 10,000 ఎస్ఎఫ్‌టీ విస్తీర్ణంలో టూరిస్టు ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను, 4000 ఎస్ఎఫ్‌టీ విస్తీర్ణంలో రెండు అమినిటీస్, ఇన్ఫర్మేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అలాగే ఒక టెంట్ సిటీ, 1.5 కిలో మీటరు మేరా గండికోట ఫోర్టు నుండి విజిటర్స్ సెంటర్ వరకు వాకింట్ ట్రెయల్ ను నిర్మించడం జరుగుతోందన్నారు. ఈ మార్గం మొత్తం కూడా వెహికల్ ఫ్రీ జోన్ గా కేటాయించి.ఈ మార్గానికి ఇరువైపులా పర్యాటకులు చక్కటి ఆహ్లాదక



రమైన అనుభూతిని పొందేలా పలు ప్రత్యేక నిర్మాణాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. టూరిస్టులను ఆకర్షించేలా గండికోట వద్ద వ్యూపాయింట్ తో పాటు, చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించేలా శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. గార్జ్ పరిసరాల్లో ఎకో ఫ్రెండ్లీ టెంట్ సిటీ, బోటింగ్‌తో పాటు కోట వద్ద లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు సందర్శించిన వారికి మంచి అనుభూతి కలిగేలా రోప్ వే, గ్లాస్ బాటమ్ వాక్ వే, లైట్ అండ్ సౌండ్ షోలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. గ్రాండ్ కాన్యన్ ను ఆకాశం నుంచి వీక్షించేందుకు హెలిరైడ్స్ సదుపాయం కూడా కల్పించే సందుపాయం కల్పించే పనులకు ప్రాజెక్టులను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కారావాన్ టూరిజం సర్వీసులు కూడా అందుబాటులోకి రానున్నాయన్నారు.

**రిజర్వాయర్ పరిశీలన..**

అలాగే గండికోట కొట్టాలపల్లె నుండి గండికోట రిజర్వాయర్, డ్యామ్ అందాలను వీక్షించడంతో పాటు.. ఆ మార్గాన్ని కలిపే అనుకూలతలను, గండికోట గార్జ్ వ్యూ పాయింట్ వద్ద ఒబెరాయ్ స్టార్ హొటల్ నిర్మించే ప్రాంతాన్ని పరిశీలించారు. జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, ఏపీ టిడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, పిఆర్ ఎస్ఈ మద్దన్న, హౌసింగ్ పిడి రాజరత్నం, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ భాస్కర్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ గోపీనాథ్, సైట్ ఇంజనీర్ విజయ్, ఆర్కిటెక్చర్ డిజైనర్లు ఇర్ఫాన్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పులివెందుల హాస్టల్ వ్యవస్థపై సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

రాజీ లేదని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల పొట్ట కొడితే సహించేది లేదు. హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు" అని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు. అన్ని హాస్టళ్లలో వచ్చిన సమస్యలను ఒక్కో వార్డెన్ నుండి ప్రత్యక్షంగా వివరాలు తెలుసుకుని, వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్ నిర్వహణలో పారదర్శకత, సమయపాలన ఆహార సరఫరా, అవసరమైన మరమ్మతులపై వేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.



# దోమ పుట్టరాదు - దోమ కుట్టరాదు

**జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మౌనిద్దీన్**




**వేముల, మేజర్‌న్యూస్:** వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆశా మీటింగును జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఆశా కార్యకర్తలకు తగు సూచనలు చేయడమైనది. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్నయి కాబట్టి ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి అని, తోట్లు, నీటి డ్రమ్ములు, నీరు నిల్వ ఉంచుకొనే ఇతర పాత్రలపైన మూతలు ఉంచాలి అని, ఒక దోమ ఒక్కసారికి వంద నుండి రెండు మూడు వందల వరకు గుడ్లు పెట్టును కావున దోమను లార్వా దశలోనే అంతం చెయ్యాలని, దోమ గుడ్లు సాధారణంగా నీటి ఉపరితలంపై పెడతాయి. దోమ యొక్క జీవన చక్రం నాలుగు దశల్లో జరుగుతుంది.గుడ్డు దశ, లార్వా దశ, ప్యూపా దశ, తర్వాత పెద్ద దోమగా మారుతుంది.పెద్ద దోమ దశ నీటినుంచి బయటకు వచ్చి ఎగరడం మొదలు పెడుతుంది. దోమల ద్వారా వచ్చే ప్రధాన వ్యాధులు,ఏడిస్ దోమ ద్వారా డెంగ్యూ, చికున్‌గునియా,అనోఫిలిస్ దోమ ద్వారా మలేరియా,క్యులెక్స్ దోమ ద్వారా ఫైలేరియాసిస్, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ మొదలగు వ్యాదులు వస్తాయి అని డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శరణ్య, డాక్టర్ ఆఫ్రిన్, సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య, సి. హెచ్. ఓ.అరుణ కుమారి, సీనియర్ అసిస్టెంట్ నరేష్, హెల్త్ ఎడ్యుకేటర్. ఉషారాణి, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించిన సర్పంచ్



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరు మండలంలోని కొండపేట గ్రామంలో స్మశాన వాటిక అభివృద్ధి పనులను సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్,మానవతా సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు జి.ఎన్.భాస్కర్ రెడ్డి,ఓల కొండయ్య మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్మకాండల సమయంలో మహిళలు వితంతు కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూలంగా సౌకర్యాలు కల్పించేందుకు వంతెన కింద ప్రత్యేక నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేసి ప్రజల వినియోగానికి త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.స్మశాన వాటికలో కర్మకాండల సమయంలో మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కావాల్సిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేయడంలో చర్యలు కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు.


# కడప జీఎంసీ విద్యార్థులకు వాలీబాల్‌లో రాష్ట్రస్థాయి విజయం



**కడప రిమ్స్, మేజర్‌న్యూస్:** కడప, డిసెంబర్ జీఎంసీ కడప విద్యార్థులు 27వ ఇంటర్ కాలేజ్ గేమ్స్‌లో పాల్గొని వాలీబాల్ విభాగంలో మూడో స్థానాన్ని సాధించారు. ఈ పోటీలు జీఎస్ఎల్ రాజమండ్రి వేదికగా నిర్వహించబడ్డాయి. ఈ విజయంపై కాలేజ్ ప్రిన్సిపాల్ డా. టి. జమున, వైస్ ప్రిన్సిపాల్ డా.బి. నాగశ్రీలత, డా. కళ్యాణి, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు డా.వై. శ్రీనివాసులు, డా.ఎం. సహీబ్, డా. ఈశ్వర్ చందర్, డా. దినేష్, డా.ఎస్.వి. సుబ్బారావు విద్యార్థులను అభినందించారు. ఇన్‌చార్జ్ ఫిజికల్ డైరెక్టర్ డా. మనోజ్ కుమార్ మార్గదర్శకత్వంలో జట్టు అద్భుత ప్రదర్శన ఇచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో కళాశాలలో క్రీడా సౌకర్యాలను మరింతగా అభివృద్ధి చేస్తామని ప్రిన్సిపాల్ డా.టి.జమున హామీ ఇచ్చారు.

# తాము అభివృద్ధి చేస్తే అభివృద్ధి నిరోదకులమనటం అవివేకం

**10వ వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తాము అభివృద్ధి చేస్తే అభివృద్ధి నిరోదకులమనటం అవివేకమని 10వ వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తమని అభివృద్ధి నిరోధకులని కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి నల్లబోతుల నాగరాజు అన్నారని, తమ కౌన్సిల్ హయాంలో మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అభివృద్ధి గుర్తించాలన్నారు. కొర్రపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ పెట్రోల్ బంక్ తమ కౌన్సిల్ హయాంలోనే ఏర్పాటైందని, దీని వలన మున్సిపాలిటీ కి దాదాపు 5 లక్షల ఆదాయం, పలువురికి ఉపాధి లభిస్తోందని వివరించారు. అదే విధంగా విజయకుమార్ సర్కిల్ వద్ద కూడా తమ కౌన్సిల్ ఏర్పాటు చేసిన మున్సిపల్ రూముల వలన మున్సిపాలిటీకి దాదాపు 2 లక్షల వరకు ఆదాయం వస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మున్సిపాలిటీకి ఆదాయం ఏవిధంగా తీసుకుని రావాలో ఆలోచించాలే కానీ, మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాలను రిజిస్టర్ ఆఫీసుకు అప్పగించాలని చూడటం ఏమిటన్నారు. చౌడేశ్వరి నగర్ (సుబ్బిరెడ్డికొట్టాల) చౌడేశ్వరి అమ్మవారి ఆర్చ్ ఏర్పాటు సమయంలో నాగరాజు తెలిపిన విధంగా 10 లక్షల రూపాయలు ఖర్చు చేయలేదని, 8 లక్షల 90 వేల రూపాయల వరకే ఖర్చుయిందని, అక్కడ విరాళాలు ఇచ్చిన దాతల పేర్లు ఏర్పాటు చేయడంతో పాటు గతంలో కరపత్రాలు కూడా వేశామన్నారు. అక్కడే ఉన్న రామాలయం కూడా చందాల ద్వారా దూపదీప నైవేద్యాలతో అభివృద్ధి లోకి తెచ్చానని, అక్కడ కూడా తాను ఏదైనా అవినీతి చేసి వుంటే అదే ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యే వరద అనుచరుడు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో చెప్పించాలని సూచించారు. అలా చెప్పిస్తే తాను రాజకీయాలకు స్వస్తి పలుకుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మోడెం సందీప్, వైసీపీ యువజన విభాగం పట్టణాధ్యక్షులు ద్వార్శల గురునాథ్ రెడ్డి పాల్గొన్నారు.


# ప్రపంచ వికలాంగుల దినోత్సవం సదస్సు వాయిదా..!

**దివ్యాంగు పోరాట సమితి కమిటీ నిర్ణయం**



**బి కోడూర్, మేజర్‌న్యూస్:** బద్వేలు పట్టణం లో ఈనెల డిసెంబర్ 07 తేదీన జరగవలసిన ప్రపంచ వికలాంగుల దినోత్సవం సదస్సును అనివార్య కారణాలవల్ల వాయిదా వేస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు తెలియజేశారు. బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డులో ఉన్న మార్కెట్ యార్డులో సంఘం సభ్యులు సమావేశంఅనంతరం సంఘం సభ్యుల నిర్ణయం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో పి రమణ, దివ్యాంగుల పోరాట సమితి బద్వేల్ పట్టణ కమిటీ అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు ప్రధాన కార్యదర్శి చింతఎకుంట రఫీ పట్టణ,ఉపాధ్యక్షులు ఖాదర్బాషా సహాయ ఉపాధ్యక్షులు కదిరుల్ల, కోశాధికారి కె.సి. మౌలాలి, సభ్యులు హుస్సేన్, లక్ష్మీ పాలెం గుర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డిని వెంకటేశ్వర కళ్యాణానికి ఆహ్వానించిన గోవింద భక్తబృందం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం నేతృత్వంలో పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ మైదానంలో డిసెంబర్ 13వ తేదీన శనివారం జరిగే శ్రీ శ్రీనివాస కళ్యాణ మహెూత్సవ కార్యక్రమానికి ఆహ్వానించడం కోసం సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి నేతృత్వంలో ప్రొద్దుటూరు కు చెందిన శ్రీ గోవింద మాల భక్త బృందం వారు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డిని కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ ఆహ్వాన కార్యక్రమంలో ఇతర గోవింద మాల భక్త బృంద సభ్యులు పాల్గొన్నారు.

# కడప బాలోత్సవంలో రెయిన్ బో హైస్కూల్ విద్యార్థులకు ఎనిమిది బహుమతులు



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** కడపలో నవంబర్ 29, 30 తేదీల్లో శని, ఆదివారాల్లో జరిగిన బాలోత్సవంలో రెయిన్బో హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనంలా మెరిసి మొత్తం ఎనిమిది బహుమతులు సాధించారు.అకాడమిక్ విభాగంలో ఆరు బహుమతులు : మట్టిబొమ్మల తయారీ - రెండవ బహుమతి - పి. నజీయా సుల్తానా తెలుగు వ్యాసరచన - ఎన్టి. శ్రావ్య. మెమోరి పరీక్ష - మూడవ బహుమతి - బి. నూర్ మొహమ్మద్, విజ్ఞాన ప్రదర్శన - మూడో బహుమతి - టీ. మన్విత, విజ్ఞాన ప్రదర్శన - రెండో బహుమతి - టి. మహమ్మద్ బాషా తెలు గు వ్యాసరచన - మొదటి బహుమతి - డి. లక్ష్మీ సాంస్కృతిక విభాగంలో మరో రెండు బహుమతులు చిన్న నాటిక (జూనియర్స్) - తవ్వా మన్విత బృందం - మొదటి బహుమతి చిన్న నాటిక (సీనియర్స్) - కె. సిద్దిక్ బృందం - మూడవ బహుమతి మొత్తం ఎనిమిది బహుమతులు సాధించడంతో రెయిన్‌బో హైస్కూల్ సంచాలకులు డాక్టర్ తవ్వా సుధాకర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.మా విద్యార్థులు ఎనిమిది బహుమతులు సాధించడం గర్వకారణం. భవిష్యత్తులో జరగబోయే సాంస్కృతిక, విద్యా పోటీల్లో మరింత ప్రతిభ కనబర్చుతారని నమ్మకం," అన్నారు.ఈ విజయాలకు కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందాన్ని డాక్టర్ సుధాకర్ రెడ్డి అభినందించారు

# గుడ్ టచ్, బాడ్ టచ్ పై అవగాహన



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్‌ఎస్‌ఎస్ అధికారిణి కోటేశ్వరి ఆధ్వర్యంలో గుడ్ టచ్, బాడ్ టచ్‌లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఇడుపులపాయలోని మారుతి నగర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు డ్రాయింగ్, ఆటలు, యోగా, ధ్యానంపై శిక్షణ ఇచ్చారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాజు, విద్యా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గీతా జయంతి వేడుకలు

## కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో భగవద్గీత పారాయణం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మూడు రోజుల పాటు జరిగిన గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య మహిళలు భగవద్గీత పారాయణం చేశారు. అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో గణపతి పూజ, అష్టోత్రాలు, భగవద్గీత ఆవిర్భావ కథ శ్రవణం, పారాయణం తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ మాట్లాడుతూ మానవులుగా ధర్మాన్ని పాటించి, బాధ, భయం వదిలి సొంత బాధ్యతలు నిర్వర్తించాలని కోరారు. భగవద్గీత కృష్ణ భగవాన్ బోధించిన జాన గ్రంథమని, హిందువులకు పరమ పవిత్రమైన గ్రంథాలలో ఒకటని అభిప్రాయపడ్డారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఫసల్ భీమా సద్వినియోగం చేసుకోండి



**తొండూరు మేజర్‌న్యూస్ :** రబీ 2025-26 ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన MFBY ఈ పథకం ప్రతి రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి రాజుగారు అన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ పసల్ భీమా అమలు చేస్తున్న కంపెనీ పేరు: జెనేరాలి సెంట్రల్ రబీ లో వేసిన శనగ ,వేరుశనగ, నువ్వులు, మినుము, పెసర, జొన్న, పొద్దు తిరుగుడు, వరి పంటలకు బీమా చేసుకోవాడానికి ఈనెల 15వ తారీకు వరకు గడువు ఉన్నది కావున ఈ అవకాశాన్ని మండలం రైతులందరూ ఉపయోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే రాజుగారు తెలియజేశారు. బీమా మొత్తం అమౌంట్లో రైతు వాటా 1.5% బీమా కంపెనీకి చెల్లించాలని చెప్పారు. భీమా అప్లికేషన్లను మీకు దగ్గరలోని కామన్ సర్వీస్ సెంటర్ (CSC) నందు అప్లై చేసుకోవాలని తెలియజేశారు అదేవిధంగా బ్యాంకు నందు రుణం కలిగిన రైతులందరూ బ్యాంకులో ప్రీమియమును బ్యాంకు వారు నేరుగా కంపెనీ చెల్లిస్తారు. భీమా అప్లికేషన్ చేసుకోవడానికి మీ ఆధార్ కార్డ్, 1బి లేదా పాసు పుస్తకం, పంట నమోదు సర్టిఫికెట్, సెల్ ఫోన్, బ్యాంకు అకౌంట్ పుస్తకం తీసుకొని అప్లికేషన్ పూర్తి చేసుకోవాలి. నువ్వులు పంటకు రైతు వాటా ఎకరానికి 180 రూపాయలు, వేరుశనగ 480, పెసలు 270, మినుము 285, జొన్న 315, పొద్దు తిరుగుడు 300, శనగ 480 ఈ పంటలకు డిసెంబర్ 15 వరకు మరియు వరి 630 ఎకరాకు ఈ పంట గడువు తేదీ 31 డిసెంబర్ 2025 వరకు అప్లై చేసుకోవచ్చు. గమనిక: రైతులందరూ తప్పనిసరిగా మీరు వేసిన పంటకు పంట నమోదు సర్టిఫికెట్ తీసుకోవలెను.

# ఎయిడ్స్ నివారణపై అవగాహన ర్యాలీ




**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఎయిడ్స్ వ్యాధి నివారణపై విధ్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. మంగళవారం కళాశాల రెడ్ క్రాస్, రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు పోస్టర్, పెయిటింగ్ ప్రజెంటేషన్, రంగోలి పోటిలు నిర్వహించారు. అనంతరం రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా.సుధాకర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి, దీని నివారణకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే వివిధ రకాల పోటిల్లో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు డా.గంగాధర్, డా.నాగలక్ష్మిదేవి, డా.రామకృష్ణ, అరవింద్, షఫివుద్దీన్, మాధవరావు, రాజారెడ్డి, రేష్మ, పీడీ తేజేంద్ర పాల్గొన్నారు.

# ఆరుతడి పద్ధతుల వలన అధిక దిగుబడి - జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్

**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం గ్రామాలలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (డీపీఎం)ఎస్.వి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వరి పంటపై 5ఐ5 విస్తీర్ణంలో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు.గోపవరం గ్రామ రైతు చిన్న నరసింహులు పొలంలో ప్రకృతి వ్యవసాయ ఆరుతడి విధానం ఆధారంగా నిర్వహించిన ఈ ప్రయోగంలో 17.200 కిలోలు దిగుబడి రావడం జరిగిందని దీనిని ఎకరాకు అన్వయిస్తే 37 బస్తాలు మొత్తం ఖర్చు: ?16,125 మొత్తం ఆదాయం: ?53,169 మొత్తం నికర ఆదాయం: ?37,044 దిగుబడి వచ్చిందన్నారు.ఇదే సమయంలో రసాయన ఎరువులు ఉపయోగించిన ఆంజనేయులు పొలంలో నిర్వహించిన ప్రయోగంలో 15.060 కిలోలు అనగా ఎకరాకు 32 బస్తాలు మాత్రమే దిగుబడి నమోదైందని.మొత్తం ఖర్చు: ?29,500 మొత్తం ఆదాయం: ?45,984 నికర ఆదాయం: ?16,484 వచ్చిందని ఈ లెక్కల ఆధారంగా ప్రకృతి వ్యవసాయ ఆరుతడి విధానం ద్వారా అధిక దిగుబడి తక్కువ ఖర్చు ఎక్కువ నికర లాభం సాధ్యమని అధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టీమ్ నుండి రామచంద్రం వీడియో కాల్ ద్వారా రైతుల అభిప్రాయాలు తెలుసుకొని పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల భూమి ఆరోగ్యం,ప్రజల ఆరోగ్యం రెండూ మెరుగుపడతాయని రైతులు తెలిపారు.ఇకముందు ఈ విధానాలను విస్తృతంగా అనుసరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డీపీఎం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఏడబ్ల్యాడి పద్ధతిలో (నీరుపెట్టడం%-%ఆరబెట్టడం) నీటి వినియోగం,కరెంట్ వినియోగం తగ్గుతుందని అదే సమయంలో దిగుబడి పెరుగుతుందన్నారు. రైతులందరూ ఏ గ్రేడ్ మోడల్, ఎటిఎం మోడల్ వంటి ప్రకృతి వ్యవసాయ విధానాలను అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డి,ఎంటి అన్నపూర్ణ, యూనిట్ ఇంచార్జీలు శ్రీనివాసులు, వెంకటయ్య, ఐసీఆర్పీ నరసింహులు, రమణమ్మ, రైతులు పాల్గొన్నారు.



# కడప బాలోత్సవం వేదికపై మెరిసిన బీరం విద్యార్థుల ప్రతిభ

## సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక గెలుపు - ప్రతిభను చూపించడం మరో గెలుపు - బీరం సుబ్బారెడ్డి



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** సెయింట్ జోసెఫ్ బాలికల పాఠశాల, మరియాపురం ఆవరణలో నవంబర్ 29, 30 తేదీలలో గుర్రాల గోపాలరావు (మాజీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ చైర్మన్) గారి అధ్యక్షతన నిర్వహించిన "కడప బాలోత్సవం- పిల్లల పండుగ 3.0" లో బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు మెరిసి తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు. వివిధ విభాగాలలో పాల్గొన్న విద్యార్థులు అత్యధిక గెలుపులను సాధించి, బీరం విద్యాసంస్థల పేరును జిల్లాలో ఘనంగా ప్రతిధ్వనింపజేశారు.ఈ బాలోత్సవ పోటీలలో బీరం విద్యాసంస్థల నుండి మొత్తం 60 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 45 మంది విద్యార్థులు విజేతలుగా నిలవడం విశేషం.

**విభాగాల వారీగా గెలుపొందిన విద్యార్థులు**

సబ్ జూనియర్స్ విభాగం 1. తెలుగు రైమ్స్, డి. గ్రీష్మ2. కథలు చెప్పడం (తెలుగు), కె. మనస్విత, **జూనియర్స్ విభాగం** 1.బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్, జి. హసిత్ 2.సైన్స్ ఎగ్జిబిషన్, పి. సుహానా 3.వ్యాసరచన, బి.దేవి ప్రసన్న 4.మట్టితో బొమ్మలు, కె. తేజ వర్ధన్ 5.ఫాన్సీ డ్రెస్, కె. రిషిక 6.ఉత్త లేఖనం, ఆర్. ప్రణవ్ 7.కోలాటం, ఎం. జాహ్నవి, బి. నిషిత్ లింగారెడ్డి, సి.వి. పవన్ కుమార్, కె. రిషిక, డి. దుర్గా తన్వి, డి. దేదీప్య, జి. మోక్ష, కె. చందు, కె.వి. నివేదిత యాదవ్, జి. ప్రహర్షిని, టి. మనశ్విత, డి. రిషిత, బి.వి. మనస్విని

**సీనియర్స్ విభాగం :** 1.బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్, కె. బిల్వని 2.సైన్స్ ఎక్స్‌పిరమెంట్, ఎం. ప్రణతి 3.దేశభక్తి గేయం, పి.రిషిత, పి.దీక్షిత 4.చిత్రలేఖనం, ఎస్.గురు రాఘవ కార్తీక్, 5.జానపద నృత్యం, బి.పి.లక్ష్మీ సాధన, జి. దీప్తిక, ఎస్. అక్షయ, బి. చైత్ర, పి.వి. అక్షయ, ఎం.హరిణి, సి. జై. భవజ్ఞ, ఎం. తనీషా, పి. శ్రీపాద, ఎ.అక్షయ 6.వ్యాసరచన, ఆర్. జ్ఞానేశ్వరి. విజేతలకు బాలోత్సవం నిర్వాహకులు సర్టిఫికెట్లు, మోడల్స్, షీల్డులను అందజేశారు. బీరం విద్యాసంస్థల అధినేత, కడప జిల్లా BJP ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, ప్రిన్సిపల్ శ్వేతా విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ: "బీరం విద్యాసంస్థల విద్యార్థులు చదువులో మాత్రమే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా అగ్రస్థానాలను సాధించడం గర్వకారణం. బాలోత్సవం నిర్వహించిన నిర్వాహకులను మనమంతా అభినందించాలి," అన్నారు. ఈ కార్యక్రమాలకు విద్యార్థులను సన్నద్ధం చేసిన ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్ పవన్, డాన్స్ మాస్టర్ సుదీర్, ఇతర ఉపాధ్యాయులను ప్రశంసించారు.

# మృతుడి కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేత

## రామమోహన్ యాదవ్ కుటుంబానికి టిడిపి నేతల అండ

**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కోట్లూరు పంచాయతీ బీచువారిపల్లి గ్రామానికి చెందిన ఇరగనబోయిన రామ మోహన్ యాదవ్ ఇటీవలి కాలంలో మరణించడంతో, మృతుడికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్న నేపథ్యంలో కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి సహకారంతో రూ5 లక్షల చెక్కు ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు, చెక్కు అందజేత కార్యక్రమం వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, హరికృష్ణ యాదవ్, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు, కార్యక్రమంలో శంకర్రెడ్డి, ఓబులేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..



# స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా తరగతులు

**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని మండల పరిషత్ సభ భవనంలో స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (లోకల్ సూస్టేనబుల్ డెవలప్మెంట్ గోల్స్ - ఎల్ఎస్డిజి) అమలు పై అవగాహన పెంపొందించేందుకు శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.గ్రామీణాభివృద్ధిలో కీలకమైన తొమ్మిది థీమ్స్‌పై సమగ్ర సమాచారాన్ని అందించేందుకు ప్రత్యేకంగా నిర్వహించిన ఈ శిక్షణకు చెన్నూరు, ఖాజీపేట, వల్లూరు మండలాలకు చెందిన గ్రామ సర్పంచులు,ఎంపీపీలు హాజరయ్యారు. కార్యక్రమానికి ఎంపీపీ సురేష్ యాదవ్ అధ్యక్షత వహించి,టిఓటి హరినాథ్ రెడ్డి, పిఎస్ ప్రధాన వక్తగా పాల్గొని ఎల్ఎస్డిజి థీమ్స్‌పై వివరణ ఇచ్చారు.గ్రామ స్థాయిలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల అమలు, పర్యావరణ పరిరక్షణ, శానిటేషన్,గ్రామ పచ్చదనం, మహిళల సాధికారత,సామాజిక రక్షణ,నీటి వనరుల సంరక్షణ, గ్రామీణ జీవనోపాధుల ప్రోత్సాహం వంటి అంశాల గురించి ఆయన వివరించారు. ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, డిప్యూటీ ఎంపీడీవో గురువేశ్వరరావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్ఎస్డిజి దిశానిర్దేశం చేస్తాయని, సర్పంచులు,ఎంపీపీలు తమ గ్రామాల కోసం మరింత సమర్థవంతమైన ప్రణాళికలు సిద్ధం చేయడానికి శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు.శిక్షణ అనంతరం అధికారులు ఎస్ డబ్ల్యూపిసిని సందర్శించి,అమలు విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.



## ముఖ్యమంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదం

**నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి అమలు ఎప్పుడో!**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అని ఏపి సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో అనేక హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదన్నారు. ఆ హామీల్లో ప్రధానమైన నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి ఇంకా అమలు కాలేదని, ఎప్పుడూ అమలవుతుందో! అని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. వీటిని జనవరి నుంచేనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో చెప్పారని, అబద్ధాలు చెప్పడం మానుకోవాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## కుర్లి లలితమ్మ నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండలం ఎర్రబల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన కుర్లి లలితమ్మ (72 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారుడు మధుసూదన్ రెడ్డి,కోడలు లక్ష్మి తులసి,కుమార్తెలు చంద్రకళ, లక్ష్మీదేవి,తమ్ముడు గంగిరెడ్డి, భాస్కర్ రెడ్డిలు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ ప్రశాంత్ తో కలిసి మృతురాలి స్వగృహం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం వలన అంధత్వం తో బాధపడుతూ ఈ ప్రపంచాన్ని చూడలేక పోతున్న ఇద్దరు అంధులకు చూపు ఇచ్చి మరణించిన కూడా మళ్ళీ ఈ ప్రపంచాన్ని చూసే బృహత్కార్యానికి ప్రతి కుటుంబం అంగీకారం తెలిపి నేత్రదానం చేసేందుకు 9966509364 కి సమాచారం ఇవ్వవలసినది గా ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు రవీంద్రారెడ్డి, గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## ఉల్లిగడ్డలను నిల్వ ఉంచుకునేందుకు రాయితీపై గోదాములు

**రైతులు సద్వినియోగం చేసుకోవాలి - ఉద్యాన శాఖ అధికారి రామకృష్ణ**





**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఉల్లి నిల్వ గోదాములకు కి రాయితీ ఉద్యాన శాఖ అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోగలరు అని మైదుకూరు ఉద్యాన అధికారి సి రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దువ్వూరు మండలంలో 800 ఎకరాలల్లో, మైదుకూరు మండలంలో 250 ఎకరాలలో కె.పి ఉల్లి పంటను రైతులు సాగు చేయడం జరిగిందని, ఈ పంట డిసెంబరు, జనవరి నెలలో కోతకు వస్తుందని తెలియజేశారు. రైతులకు ఉల్లి పంట నిలువ చేసుకునే గోదాములు అందుబాటులో లేని కారణంగా రైతులు తమ పంటను వెంటనే అమ్ముకోవడం జరుగుతుంది సరైన ధర రాకపోవడంతో రైతు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుంది, రైతు స్థాయిలో ఉల్లి నిలువ చేసుకునే గోదాముల కొరకు ఉద్యాన శాఖ 50% రాయితీ అందిస్తుందని వాటిని రైతులు నిర్మించుకొని సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ తెలియజేశారు.ఒక్కో యూనిట్ ధర 1.75 లక్షల కాగా రాయితీ 87,500 వస్తుందని తెలిపారు. ఉల్లిగడ్డల ధరలు తక్కువగా ఉన్నప్పుడు ఒక్కొక్క గోదాములో దాదాపు 25 టన్నుల వరకు నిల్వ చేసుకోవచ్చు అని తెలిపారు. ఉల్లి గోదాములు గురించి పూర్తి వివరాల కోసం మీ యొక్క రైతు సేవ కేంద్రంలోని గ్రామ ఉద్యాన లేదా వ్యవసాయ సిబ్బందిని సంప్రదించవలసినదిగా ఆయన తెలిపారు

## దొరస్వామి నాయుడుకు పాఠశాల ఉపాధ్యాయుల నివాళి

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల ప్రాంతమందు ప్రథమ ప్రధాన ఉన్నత పాఠశాల (1989) వ్యవస్థాపకులు విద్యా దాత దివంగత పాళెం దొరస్వామి నాయుడు స్వర్గస్థులై వందేళ్లు పూర్తయిన సందర్భంగా పట్టణంలోని స్థానిక అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయనకు నివాళులర్పించే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు, దొరస్వామినాయుడు ముని మనవల్లు, మనవరాళ్ళు బలరామ నాయుడు, శివశంకర్ నాయుడు, ప్రభాకర్, విజయ రాఘవ, ధర్మేంద్ర,వరుణ్ కుమార్, కిరణమై, ప్రత్యూష, వారి పాయి, ప్రవలిక, లోకేష్, నవీన్, ప్రత్యూష తదితరులు పాల్గొని దొరస్వామి నాయుడు చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దొరస్వామి నాయుడు ముని మనమడు బలరామ నాయుడు మాట్లాడుతూ దొరస్వామి నాయుడు చిత్తూరు జిల్లా వాస్తవ్యులైనప్పటికీ వంద సంవత్సరములు క్రితం పులివెందుల ప్రాంత నివాసి లక్కిరెడ్డితో ఏర్పడిన సన్నిహితంతో దొరస్వామి నాయుడు పులివెందుల పట్టణానికి వచ్చి స్థిరపడ్డారన్నారు. 1909 బ్రిటీషువారి పరిపాలనలో పులివెందులలో ఉన్నత పాఠశాల లేని కారణంగా ఇక్కడ పేద ప్రజల పిల్లలు ప్రతిభ పాటవాలు ఉన్నప్పటికీ ఉన్నత విద్యనభ్యసించడానికి సరైన రవాణా సదుపాయం లేక ఇబ్బందులు పడేవారన్నారు. వీరి స్థితిగతులను, పరిస్థితులను దొరస్వామి నాయుడు అధ్యయనం చేసి వీరికి ఉన్నత విద్యను అందించాలన్న దృఢ సంకల్పంతో ఒక ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకుని కొంద స్థలాన్ని సొంత నిధులతో కొనుగోలు చేసి పులివెందులలో ప్రప్రథమ ఉన్నత పాఠశాలను పులివెందుల ప్రాంతము నందు ఏర్పాటు చేశారన్నారు. పాఠశాలకు రైతుల పాఠశాల అని నామకరణం చేస్తూ ఉపాధ్యాయులను నియమించి వారికి తన సొంత నిధులతో వేతనం చెల్లించి ఉన్నత విద్యను బోధిస్తూ ఆర్థిక స్థోమత లేని విద్యార్థులకు ఉచిత భోజన వసతి కల్పించారన్నారు. దొరసామి నాయుడు 1926 డిసెంబర్ 1వ తేదీన స్వర్గస్తులయ్యారన్నారు. గత రెండేళ్లుగా ఆయన వర్ధంతి సందర్భముగా ఈ ఉన్నత పాఠశాలలో చదివిన పేద విద్యార్థులకు ఆర్థిక సాయం ఆయన చేసిన సేవలను తర తరాల వారు చేసేందుకు ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంకా మెరుగైన ఆర్థిక సహాయం పేద విద్యార్థులకు చేసేందుకు పూర్వపు విద్యార్థులు గానీ, ఆర్థిక స్తోమత కలిగిన విద్యార్థులు విరాళాలు ఇవ్వాలన్నారు. విరాళాలు ఇచ్చే దాతలు 7032942306 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలన్నారు.



## ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి గ్రామోత్సవం - శరణు ఘోషతో మార్మోగిన పురవీధులు

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని వెల్లటూరు గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప గ్రామోత్సవ కార్యక్రమం ఆనవాయితీ ప్రకారం ఈ ఏడు కూడా అంగరంగ వైభవంగా అయ్యప్ప భక్తులు నిర్వహించడం విశేషం. గురు స్వామి కీర్తిశేషులు వడ్డమాని నాగ చతన్యతోమల్లారెడ్డి స్వామి ఆశీస్సులతో వెల్లటూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి దేవస్థానం పరిధిలో మంగళవారం నాడు అయ్యప్ప భక్త బృందం కమిటీ ఆధ్వర్యంలో కేరళ మంగళ వాయిద్యాలు విజయవాడ వారి కోలాట బృందం, రాజమండ్రి బృందావనం తో తొలిసారి మాల వేసిన కన్నె స్వాములు కలశ పాత్రలు,, మహిళలు పెద్ద ఎత్తున దీపాలు వెలిగించి భక్తి గీతాలతో, అయ్యప్ప స్వామి శరణు ఘోషతో స్వామియే శరణమయ్యప్ప అంటూ గ్రామ పుర వీధుల గుండా ఉత్సవంలో పాల్గొన్నారు. .ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు కే బి వి రమణారెడ్డి, సుబ్బరాయుడు, ఆదినారాయణ రెడ్డి, పరమేష్, శ్రీను మల్లికార్జున గోపాల్, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



## అర్హులందరికీ సంక్షేమం - ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం

**ప్రజాదర్బార్‌లో - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి**

వీరపునాయనపల్లి మేజర్‌న్యూస్ : అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమం చేరేలా అన్ని విధాల చర్యలు చేపట్టాలని అధికారులు కృషి చేయాలని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య చైతన్య రెడ్డి సూచించారు, వీరపునాయనపల్లి మండలంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే, వాటిని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి అధికారి ప్రజల పనులను ఆలస్యం చేయకుండా, పారదర్శకంగా, బాధ్యతతో పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేటట్టు అందరూ కలిసి పనిచేయాలన్నారు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచించరు, ప్రజాదర్బార్‌లో ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు, కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండల పరిధిలోని నాగలకుంట్ల సచివాలయం, పోరుమామిళ్ల -1, రంగసముద్రం -1 సచివాలయాల్లో ఉండే ఆధార్‌కేంద్రాలను వినియోగించుకోవాలని ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్కల్ రెడ్డి పల్లె, ముసల్ రెడ్డి పల్లె, రామేశ్వరం కవలకుంట్ల, కొర్రపాటి పల్లె లతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నాగలకుంట్లలోని ఆధార్ కేంద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పట్టణాలలోని ఆధార్ కేంద్రాలకు వస్తుండడంతో ఇక్కడ సర్వీసులు అందించడం కష్టంగా ఉందని ప్రజలు గమనించి తమకు సమీపంలోని ఆధార్ కేంద్రాలలో సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన ఆర్డీఓ చంద్రమోహన్



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు గ్రామంలో వివాదాస్పద స్థలాన్ని సర్వేనెంబర్ 240 సోమేశుల సుబ్బమ్మ మరియు పులి చెంచురామిరెడ్డి ఇరువురి వివాదాస్పద స్థలాన్ని బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ విచారణ చేపట్టారు ఈ విచారణలో తాసిల్దార్ మధురవాణి డిప్యూటీ తాసిల్దార్ మోహనరాజు పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్రావు కలసపాడు ఎస్సై ఎల్ తిమోతి తదితరులు పాల్గొన్నారు

## కేంద్రీయ విద్యాలయంకు స్కూల్ బస్సు సదుపాయం

**కడప రూరల్ మేజర్‌న్యూస్:** అలంఖాన్ పల్లె నుండి కేంద్రీయ విద్యాలయం కు బస్సు సౌకర్యం లేనందున కడప టౌన్ కి వెళ్ళు అక్కడ నుండి స్కూల్ బస్ లో వెళ్లడం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి స్పందించి కేంద్రీయ విద్యాలయం స్కూల్ బస్సును అలంఖాన్ పల్లె నుండి మంగళవారం ప్రారంభించడం జరిగింది. బస్సు ఏర్పాటుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాస రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ ఆలంఖాన్‌పల్లె టీడీపీ నాయకులు, పాఠశాల తల్లిదండ్రుల సంఘం సభ్యులు పాల్గొనారు.

## జెడ్.పీ.బాలుర ఉన్నత పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ బహూకరణ



**కలసపాడు:మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కలసపాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో 1986 - 87 సంవత్సరం లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్బహూకరించారు. ఈ సందర్భంగా హై స్కూల్ హెడ్మాస్టర్ రమణయ్య మాట్లాడుతూ పాఠశాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ బి. మాట్లాడుతూ తమ పాఠశాల అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆకాంక్ష మేరకు పాఠశాల యొక్క అభ్యున్నతికి కృషి చేసేందుకు అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు కృషి చేస్తామని విద్యార్థుల భవిష్యత్తుకు శక్తి సామర్థ్యం మేరకు కృషి చేస్తామని ఎంపీడీవో మహబూబ్ బీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు విద్యా కమిటీ చైర్మన్,సావిత్రి రాంబాబు, పూర్వ విద్యార్థులు కృష్ణవేణి, సునీత, రత్న ప్రభాకర్, నారాయణ, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మస్తాన్, అబ్దుల్ పాల్గొన్నారు.

## పెన్షన్ కట్ చేసిన చంద్రబాబు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** సింహాద్రిపురంలో జిల్లా సోషల్ మీడియా కార్యనిర్వహకుడు ముల్లా బిలాల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డిసెంబర్ నెలలో 12,745 మందికి పెన్షన్ కట్ చేశారు. కొత్త పెన్షన్ ఇవ్వకపోగా ఉన్న వాటిల్లో నుంచి ప్రతి నెలా వేలల్లో కోత విధిస్తున్నారు అంటూ మండిపడ్డారు పెన్షన్లను ఇష్టానుసారం కట్ చేసి పేదల నోటి దగ్గర ముద్దను తీసేస్తున్నారు కోట్లు ఖర్చు చేసి విమానాల్లో షికార్లు చేయొచ్చు కానీ పేదలు ఒక పూట ముద్ద తింటే ఓర్చుకోలేరా అని మండిపడ్డారు పెన్షన్ భద్రత కావాలంటే మళ్ళీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి అని అన్నారు .

## బేస్ బాల్‌లో విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్




**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న భాను కుమార్ అనే విద్యార్థి నవంబరు 29,30, డిసెంబర్ 1 వరకు చిత్తూరు జిల్లా పలమనేరు లో జరిగిన అండర్ -14 బేస్ బాల్ రాష్టస్థాయి పోటీలలో భాను కుమార్ పాల్గొని రాష్ట్ర స్థాయి సిల్వర్ మెడల్ సాధించాడు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం సిల్వర్ మెడల్ రాణించటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి, శ్రీకాంత్ పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు .

## ముగిసిన అట్లూరు సాధారణ సర్వసభ్య సమావేశం




**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల అధ్యక్షురాలు పొత్తపి రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు సమగ్ర నివేదికతో పాల్గొని అన్ని అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో భాస్కర్ బాబు మాట్లాడుతూ ప్రజల నుండి వస్తున్న సమస్యలను సకాలంలో స్పందించి సంబంధిత అధికారులు పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, అగ్రికల్చర్ ఏవో రామకృష్ణయ్య, ఎంఈఓ విలియం రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మానస కుమారి, వైద్యాధికారి హమీదా బేగం, హౌసింగ్ ఏఈ శ్రీనివాసుల రెడ్డి, ఏపీఓ జయచంద్ర, ఏపీఎం సురేష్ బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయమ్మ, పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు పనులకు భూమి పూజ చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తాళ్ళమాపురం రాజువారిపేట రోడ్డు నుండి సగిలిగుడ్డుపల్లెకు బిటి రోడ్డు 48 లక్షల వ్యయంతో, సగిలిగుడ్డుపల్లె నందు అంతర్గత సిసి రోడ్డు 15 లక్షల వ్యయంతో పనులకు మంగళవారం తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఈ లక్ష్మీనారాయణ రెడ్డి, ఏఈ గణేష్, సిగినేని కొండారెడ్డి, కట్టమీది మోహన్ రెడ్డి, రఘురామిరెడ్డి, రాజేష్, కట్టమీది రామకృష్ణారెడ్డి, కట్టమీది జయవర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున, తాళ్ళమాపురం సర్పంచ్ కొండారెడ్డి, రామచంద్రారెడ్డి, దండు శీను, గంగిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రమేష్, సుబ్బయ్య, కల్లూరు నిరంజన్ రెడ్డి, ప్రసాద్, భాస్కర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పంటకు భీమా రక్షణ - 40 సబ్సిడీతో విత్తనాల పంపిణీ

రైతులకు ప్రోత్సాహమే ప్రభుత్వ లక్ష్యం

### వేరుశనగ విత్తనాల పంపిణీ ప్రారంభించిన - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



**వీరపునాయునిపల్లి మేజర్‌న్యూస్ :** మండలంలోని అనిమల రైతు భరోసా కేంద్రంలో 40% రాయితీతో రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పరిశీలించారు, రైతుల ఉత్పాదకత పెంచుతూ, ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన సబ్సిడీ కార్యక్రమాన్ని గ్రామస్థాయి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, రైతులకు విత్తనాలను అందజేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంటలకు భీమా అండగా నిలుస్తుందని, ప్రతి రైతు తమ పంటను తప్పనిసరిగా భీమా చేయించుకోవాలని, ప్రమాదం ఏదైనా జరిగినా రైతు కుటుంబానికి రక్షణగా నిలిచేది భీమానే అని తెలిపారు, అదేవిధంగా ఆధునిక సాంకేతికత, నేల పరీక్షలు, శాస్త్రీయ పద్ధతులతో సాగు చేస్తే అధిక దిగుబడులు ఖాయం, ప్రకృతి వ్యవసాయం భూమి ఆరోగ్యం, రైతు ఆరోగ్యం రెండింటికీ మేలు చేస్తుందన్నారు, రసాయనాల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణానికి అనుకూలంగా సాగు చేస్తే ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు, ప్రభుత్వం రైతు ప్రయోజనాల దృష్ట్యా మరిన్ని పథకాలను ప్రవేశపెడుతోందని ప్రతి రైతు కూడా ఈ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలన్నారు, రైతుల సమస్యలు తెలుసుకుని స్పందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కట్టుబడి ఉందని తెలిపారు, వర్షాభావం, విత్తనాల లభ్యత, ఎరువుల పంపిణీ వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు, అనంతరం వ్యవసాయ శాఖ ఏడి నరసింహారెడ్డి మాట్లాడుతూ వేరుశనగ, మినుములు తదితర పంటలకు సరైన వ్యవసాయ పద్ధతులు, విత్తన శుద్ధి, పీడక నియంత్రణ విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు, ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి సారాన్ని మెరుగుపరచి అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు, కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ పాఠశాలకు గర్వకారణం

కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** తమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ ఎంతో గర్వించదగ అని స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. జిల్లాస్థాయి బాలోత్సవ -2025 పోటిల్లో శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు అధ్భుతమైన విజయాలు సాధించారు. అకాడమిక్, సాంస్కృతిక విభాగాల్లో ప్రతిభను చాటుకొని పలు విభాగాల్లో పతకాలు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దాదాపు 6 వేల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటిలకు తమ పాఠశాల నుంచి 120 మంది విద్యార్థులు 24 విభాగాల్లో పోటి చేశారన్నారు. వీటిలో 20 విభాగాల్లో అద్భుత విజయాలు సాధించడం గర్వకారణం అన్నారు. ఆయా విభాగాల్లో విద్యార్థులు తమ కళా నైపుణ్యాలను చాటుకున్నట్లు తెలిపారు. ఈ విజయాల కోసం శ్రమించిన విద్యార్థులు, మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులు, సహకరించిన తల్లిదండ్రులకు అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో, సాంస్కృతిక విభాగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధిస్తారని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.

## అకడమిక్ ఇన్స్ట్రక్టర్స్ నియామకం కొరకు దరఖాస్తులు చేసుకోండి..!

### మండల విద్యాశాఖ అధికారి వన్ మల్లిక



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండల పరిధిలోని పలు పాఠశాలల నందుఅకడమిక్ ఇన్స్ట్రక్చర్స్ నియామకం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి 1 మల్లిక మంగళవారం ప్రకటనలో తెలిపారుతెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఖాళీలను వివరిస్తూబద్వేల్ మండలంలోని లక్ష్మీపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సాంఘిక శాస్త్రం నకు, మరియు గుండంరాజుపల్లి (ఎస్‌టిసి), సి.బోయనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల యందు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నందున వారి స్థానంలో అకడమిక్ ఇన్స్ట్రక్చర్స్ ను నియమించుటకు నిరుద్యోగ యువకులు ఆసక్తి కలిగిన వారు వెంటనే దరఖాస్తులను ఆహ్వానించడమైనది. ఆసక్తి, అర్హత కల్గిన అభ్యర్థులు తమ దరఖాస్తులను 05-12-2025 నాటికి బద్వేలులోని మండల విద్యాశాఖధికారి కార్యాలయం నందు అందజేయవలసినదిగా మండల విద్యాశాఖ అధికారి-1 ఎస్.మల్లిక తెలియజేశారు. ఖాళీల వివరాలు సెకండరీ గ్రేడ్ టీచర్, గుండంరాజుపల్లి (STC)-01 సెకండరీ గ్రేడ్ టీచర్ సి.బోయనపల్లి -01 సాంఘీక శాస్త్రం (తెలుగు) ZPHS. లక్ష్మిపాళెం -01 ఖాళీలో ఉన్నవని వెంటనే ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలి తెలిపారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సుధ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా అతనికి చేశారు. ఆమెతోపాటు మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి జడ్పిటిసి ముత్యాల ప్రసాద్. డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి . మండల ఉపాధ్యక్షులు సి భాష. రాళ్లపల్లి నరసింహులు. చిత్త ప్రణీత్ రెడ్డి. చాపాటీ నారాయణరెడ్డి. రవిచంద్ర రెడ్డి, సురేష్ బాబు జెకె తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డ్యూటీ డాక్టర్ మరియు స్టాఫ్ నర్స్ లతో అలాగే అక్కడ పనిచేసే సిబ్బందితో మాట్లాడడం జరిగింది. మొత్తం 13 మంది డాక్టర్లు ఉండవలసిన హాస్పిటల్లో కేవలం నలుగురు మాత్రమే ఉన్నారని గత ప్రభుత్వంలో తొమ్మిది నుంచి 11 మంది డాక్టర్లు పనిచేసేవారని ఇప్పుడు చాలా తక్కువ మంది ఉన్నారని అందువల్ల సామాన్య ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ లకు పోయే పరిస్థితి ఏర్పడుతున్నదని. కావున ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్ట్ లను భర్తీ చేయాలని కోరారు. పేషెంట్లకు ఎటువంటి ఆటంకం కలగకుండా మంచి వైద్యం అందించాలని ఆమె కోరారు.

# గొప్ప క్రైస్తవ సువార్తికుడు బిల్లీ గ్రేహం



**కడప టౌన్ , మేజర్‌న్యూస్ :** డా.బిల్లీ గ్రేహం ప్రపంచంలో గొప్ప సువార్తకునిగా గుర్తింపు పొందారని హెూలీ జీసస్ క్రైస్ట్ కెథడ్రల్ చర్చి బిషప్ డాక్టర్ కె. శామ్యూల్ బాబు అన్నా రు.మంగ్లవారం కడపలోని ఆ చర్చి లో బిల్లీ గ్రేహం జన్మదిన వేడుకల వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా శామ్యూల్ బాబు మాట్లాడుతూ బిల్లీ గ్రేహం 1918 వ సంవత్సరం నవంబర్ 7 న అమెరికా దేశం లోని ఉత్తర కరోలినా రాష్ట్రంలో జన్మించారని చెప్పారు.ఆయన 50 సంవత్సరాల పాటు ఆరు ఖండాల్లో 85 దేశాల్లో 10 కోట్ల మందికి పైగా ఏసుక్రీస్తు సువార్తను ప్రకటించాడని చెప్పారు.ఇంత గొప్పగా ప్రపంచ దేశాల్లో సువార్తను ప్రకటించిన వ్యక్తి మరొకరు లేరని కొనియా డారు.అనేక దేశాలలోని దేశాధి నేతలకు సహితం క్రీస్తు సువార్తను ప్రకటించి 20 వ శతాబ్దంలో ఒక గొప్ప సువార్త విప్లవానికి నాంది పలికారని చెప్పారు.అప్పడప్పుడే కనుగొనబడిన ప్రచార సాధనాల ద్వారా సువార్త ప్రచారానికి శుభప్రదమైన ప్రారంభాన్ని ఇచ్చాడని చెప్పారు.రేడియో, టెలీ విజన్,శాటి లైట్ మొదలగు ప్రచార సాధనాల ద్వారా కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేసి వారిని క్రీస్తు వద్దకు నడిపించిన వారిలో ప్రథముడు బిల్లీ గ్రేహం అని అన్నారు.ఆయన తన కెరీరంతా అమెరికా అధ్యక్షులను సంప్రదించి, దేశానికి సలహాలిచ్చారని చెప్పా రు.అంతేకాకుండా వారికి సలహాదారుడుగా ఉండే వారని తెలిపారు.ఆయన మొదటి సందర్శన లో బాగంగా 1956 లో అప్పటి భారత ప్రధాని నెహ్రూ ను కలిసినట్లు చెప్పారు.అంతే కాకుండా 1973లో డిల్లీ లో అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీని కూడా కలిసినట్లు చెప్పారు.1990 జనవరి 20 న అప్పటి అమెరికా అధ్యక్షుడు బుష్ ప్రమాణ స్వీకారా నికి వచ్చి ప్రత్యేక ప్రార్ధనలు చేశారని తెలిపారు

# ప్రజారోగ్యం, విద్యపై అవగాహన




**చక్రాయపేట మేజర్‌న్యూస్:** ప్రజారోగ్యం, విద్యపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ 5 విభాగం అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయపురంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక శిబిరం ద్వారా గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం, విద్య తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. గ్రామ పరిసరాల పరిశుభ్రత, పర్యావరణం, ఆరోగ్యం, పౌష్టికాహారం పై కూడా వివరించారు. మాదకద్రవ్య రహిత సమాజం, మాదకద్రవ్యాల వల్ల కలిగే హానికరమైన ప్రభావాలపై వివరణ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ వద్ద మొక్కలు నాటడం, నీటి సంరక్షణకు డ్రిప్ పద్దతి అమరిక పట్ల అవగాహన కల్పించారు. ఐటిఐ, పిఎంకేవివై, సిటిఎస్, నాప్స్, స్కాలర్షిప్ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ వెంకట సుబ్బయ్య, ఉపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి




**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రిమ్స్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ రామకృష్ణ మఠం స్కూల్ లో మంగళవారం విద్యార్థులకు అవగహన సదస్సు నిర్వహించారు. సమాజంలో జరిగే నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, సైబర్ మోసాలు, రహదారి భద్రత నియమాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి దశలో చదువుతోపాటు సమాజంలో చోటు చేసుకుంటున్న ప్రతి సంఘటన గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఏ విధంగా అధిగమించాలి, పోలీస్ వారి నుండి ఏ విధంగా సహాయం పొందాలి మొదలైన విషయాల గురించి తెలుసుకోవాలని రిమ్స్ ఎస్.ఐ తెలిపారు. చరవాణి వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని మాయ మాటలు, ప్రలోభాలకు గురి చేసే వారి చేతుల్లో చిక్కుకోవద్దని మన భవిష్యత్తు మనకు ప్రధానమని మనపై నమ్మకాన్ని పెట్టుకొని జీవిస్తున్న తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని గుర్తు చేశారు. మనం చదువుకునే విద్యాసంస్థకు, మన కుటుంబానికి మంచి పేరు తీసుకువచ్చేలా నడుచుకోవాలని ఆయన కోరారు.

# వైభవంగా పరి పేతురు పరి పౌలు తిరుణాల



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడులోని పరి పేతురు పరి పౌలు ఆలయ వార్షికోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు ముందుగా నంద్యాల బిషప్ సంతోష్ ప్రసన్న రావు, బ్యుల దంపతులను స్థానిక మూడు రోడ్ల కూడలి నుంచి ఊరేగింపుగా కోలాట భజన బృందంతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చర్చి క్వయర్ బృందం క్రైస్తవ విభాగరి సంగీత విభాగరి నిర్వహించారు సండే స్కూల్ పిల్లలకి సండే స్కూల్ పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీపారాధన ప్రసంగీకులు రైట్ రెవరెండ్ సంతోష్ ప్రసన్న రావు బహుమతులు ప్రధానం, అతిథులకు సన్మాన నిర్వహించారు. కందుల రవి బృందం వారిచే చెక్కభజన కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ దత్తు బాబు బృందం వారిచే యేసు కృప క్రైస్తవ పౌరాణిక నాటకం నిర్వహించారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల సీఐ హేమ సుందర్ రావు ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు.

# పుట్టగొడుగుల పెంపకం ఉపాధికి ఊతం

## పుట్టగొడుగుల పెంపకంలో విద్యార్థినులకు ప్రాక్టికల్ ట్రైనింగ్

## మష్రూమ్ కల్టివేషన్ సర్టిఫికెట్ ప్రదానం

## ఎస్కేఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం

**కడప మేజర్‌న్యూస్ :** ఎస్కేఆర్, ఎస్కేఆర్ గవర్నమెంట్ మహిళా డిగ్రీ కళాశాలలో బొటనీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టగొడుగుల పెంపకం సర్టిఫికెట్ కోర్సు ముగింపు వేడుక మంగళవారం జరిగింది, తృతీయ సంవత్సరం విద్యార్థినుల కోసం సెప్టెంబర్‌లో ప్రారంభించిన ఈ కోర్సులో భాగంగా, విద్యార్థులు మష్రూమ్ కల్టివేషన్ ప్రక్రియపై హ్యాండ్స్ ఆన్ ప్రాక్టికల్ ట్రైనింగ్ పొందినట్లు కళాశాల వర్గాలు పేర్కొన్నాయి, నవంబర్ 22న కోర్సు విజయవంతంగా పూర్తయిందని కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీంబాషా, ఎస్బిఐ మేనేజర్ ఎం వెంకటరత్నం హాజరయ్యారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం బాషా మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా మా కళాశాలలో పుట్టగొడుగుల పెంపకంపై సర్టిఫికెట్ కోర్సును విజయవంతంగా నిర్వహిస్తున్నాం అన్నారు, విద్యార్థినులు స్వయంగా పుట్టగొడుగులను పెంచి హార్వెస్ట్ చేసే అనుభవం పొందడం ఎంతో సంతృప్తి కలిగిస్తోందన్నారు, ప్రత్యేకంగా బొటనీ విభాగం, విభాగాధిపతి మరియు కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం ఎంతో శ్రద్ధతో విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దుతున్నారు అని అన్నారు, ఎస్బిఐ మేనేజర్ ఎం. వెంకటరత్నం మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకం ఇంటి స్థాయిలో ప్రారంభించడానికి అనువైన ఉద్యమం, భవిష్యత్తులో దీనిని చిన్న తరహా పరిశ్రమగా అభివృద్ధి చేయాలనుకునే విద్యార్థినులకు బ్యాంకు తరఫున రుణ సౌకర్యాలు అందిస్తాం అని తెలిపారు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కృష్ణవేణి మాట్లాడుతూ బొటనీ విభాగం చేపట్టిన ఈ కోర్స్ విద్యార్థినులకి నైపుణ్యాభివృద్ధికి గొప్ప వేదిక, వీరు భవిష్యత్తులో ఎంట్రప్రెన్యూర్లుగా ఎదగేందుకు ఇది దోహదం చేస్తుందని పేర్కొన్నారు, డిపార్ట్మెంట్ హెడ్ మరియు కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ కోర్సులో మీరు నేర్చుకున్న నైపుణ్యాలను కోర్స్ తర్వాత కూడా కొనసాగించాలని అవసరమైన మార్గదర్శనానికి మా విభాగం ఎప్పుడూ మీకు అండగా ఉంటుందని భవిష్యత్తులో మీరు డిపార్ట్మెంట్ ఆఫ్ బొటనీకి అల్యూమినిగా మారి అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు, తర్ఫీదు పొందిన విద్యార్థినుల్లో ఎం. సాయి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఇంటివద్దే మష్రూమ్ కల్టివేషన్ ప్రారంభించి, దీన్ని క్రమేపీ చిన్న పరిశ్రమగా అభివృద్ధి చేయాలని సంకల్పించాంని తెలిపారు, తరువాత ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం బాషా, ఎస్బిఐ మేనేజర్ ఎం. వెంకటరత్నం విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందజేశారు, కార్యక్రమంలో బొటనీ అధ్యాపకులు నాగరత్నమ్మ, అనురాధ పాల్గొన్నారు..




# చెత్త తరలించు వాహనాలకు ఇన్సురెన్సులు చేయించి కార్మికుల ప్రాణాలకు భరోసా కల్పించండి



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** 2025 డిసెంబర్ 2వ తేది నాడు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బద్వేలు పురపాలక సంఘంలో చెత్త తరలించు వాహనాలకు ఫిట్నెస్ పరీక్షలు, ఇన్సూరెన్సులు, చేయుటకు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని రవాణాశాఖ అధికారికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు పి.చాంద్ బాషా మాట్లాడుతూ బద్వేలు పురపాలక సంఘ పరిధిలో నివసించు ప్రజలందరి ఆరోగ్యం కోసం సమాజంలో ఎవరు చేయలేని పనులను తమ ప్రాణాలను పణంగా పెట్టి అహర్నిశలు పట్టణంలో ప్రజలు విసర్జించిన మల,మూత్రాలను, వాడిపడేసిన చెత్తను, వ్యర్థాలను, చని పోయిన జంతు కళేబారాలను పట్టణానికి దూరంగా తరలించడానికి మరియు మురుగు కాలువలను శుభ్రం చేయడానికి శ్రమిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులందరూ ఎక్కువ శాతం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నిరుపేదలని, కార్మికులందరూ చెత్త వాహనాలలో పట్టణంలో ప్రజలు సంచరించూ రద్దీ ఉన్న ప్రాంతాలలో,ఇరుకుదారులలో ప్రతి నిత్యం తిరుగుతూ పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తుంటారని, చెత్త తరలించే వాహనాలకు బ్రేకులు,క్లచ్చులు సరిగా పనిచే యక, ఇంజన్, గేరు,లిఫ్ట్ ఆయిల్స్ సరైన మోతాదులో లేక, ఫిల్టర్స్ మార్పు చేయక, సెల్ఫ్ మోటార్స్ పనిచేయక,సిగ్నల్ లైట్లు, హెడ్లైట్లు లేక, టాపులు లేక, ట్రాలీలు తృప్పు పట్టిపోవడం మరియు వాహనాలకు ఇన్సూరెన్స్ లు లేక నిత్యం భయాందోళనతో ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కార్మికుల కుటుంబాల పరిస్థితి ఏమిటని,ఫిట్నెస్ పరీక్షల కోసం రవాణా శాఖ కార్యాలయానికి వాహ నాలు వచ్చిన దాఖలాలు లేవని, నిరుపేద పారిశుద్ధ్య కార్మికులపై సమస్యపై స్పందించి చెత్త తరలించు వాహనాలకు ఫిట్నెస్ పరీక్షలు, ఇన్సూరెన్స్ లు, పొల్యూషన్ సర్టిఫికెట్స్ తీసుకొనుటకు గాను శాఖపరమైన చర్యలు తీసుకోని కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, ఉపాధ్యక్షులు పత్తూరు యువరాజు, సహాయ కార్యదర్శులు సోమేశుల నరసింహ, చాపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


# వైకాపా సంస్థాగత నిర్మాణ కమిటీల ఏర్పాటుపై నేడు సమావేశం

**వేముల మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కమిటీల ఏర్పాటుపై నేడు అనగా బుధవారం ఉదయం 9.30 గంటలకు పులివెందుల లోని యస్ సి యస్ ఆర్ కళ్యాణ మండపంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆద్వర్యం లో జరిగే అవగాహన సమావేశంకు వేముల మండలం లోని వైసీపీ శ్రేణులు బారీగా తరలిరావాలని వేముల మండల వైకాపా కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మంగళవారం ఉదయం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.అందులో భాగంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసేందుకు బుధవారం అనగా నేడు ఉదయం 9:30 గంటలకు పులివెందుల పట్టణ సమీపంలోని కదిరి రోడ్డు యందు గల స్థానిక యస్.సి.యస్.ఆర్ కళ్యాణ మండపం నందు ఈ అవగాహన సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశానికి ఎంపీ అవినాష్ రెడ్డి అధ్యక్షత వహించనున్నారనీ..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు ఎస్వీ సతీష్ కుమార్‌రెడ్డి,వజ్ర భాస్కర్ రెడ్డి హాజరవుతారన్నారు. అవగాహన సమావేశంలో మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి ఒక్క వైసీపీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.



## బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా.దాసరి సుధ

### ఆసుపత్రిని వైద్యం కొరకు ప్రజలకు మెరుగైన చికిత్సలు అందజేయాలి..!



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్‌లో పట్టణములోని ప్రభుత్వ వైద్య శాలను ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఆకస్మిక మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రి నందు చికిత్సల కొరకు వచ్చిన ప్రజలతో, రోగులతో మాట్లాడుతూ అక్కడ అందుతున్న సేవలను గురించి ఆరా తీయడం జరిగింది.జనరల్ వార్డు, ఓ.పి నీ,రిజిస్టర్ ను పరిశీలించిన్న అనంతరంతర్వాత ప్రత్యేకంగా డయాలసిస్ యూనిట్ ను ప్రత్యేకంగా పరిశీలించి అక్కడ అందుతున్న డయాలసిస్ సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్స్‌తో మాట్లాడుతూ వచ్చే ప్రజల పట్ల ఆప్యాయంగా పలకరిస్తూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వర్ రావు, బి.కోడూరు మండల ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు సునీల్,కౌన్సిలర్ మౌలాలి ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## 2 అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ పోస్టులు మంజూరు

**చాపాడు, మేజర్‌న్యూస్ :** మండలానికి రెండు అకాడమిక్ ఇన్స్ట్రక్చర్(విద్యా వాలంటర్లు) పోస్టులు మంజూరైనట్లు మండల విద్యాశాఖ అధికారి రవిశంకర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి తాత్కాలిక ప్రతిపాదికన 2 పోస్టులు మంజూరయ్యాయన్నారు. అన్నవరం జిల్లా పరిషత్ హైస్కూల్ లో సోషల్ స్టడీస్, చాపాడు ఉర్దూ హైస్కూల్ నందు ఫిజికల్ సైన్స్ పోస్టులు అందుబాటులో ఉన్నాయన్నారు. 5 నెలల కాలపరిమితో కాంట్రాక్టు బేసిక్ పద్ధతిన పనిచేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. నెలకు వేతనం రూ. 12,500 ఇస్తారని, ఆసక్తి కలిగిన అర్హులైన డిగ్రీతో పాటు సంబంధిత సబ్జెక్టులో బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు అన్నారు.ఈ నెల 5వ తేదీ లోగా సంబంధిత పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో కోరారు.

## రంగాపురం నుంచి పోటీకి సిద్ధం

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురం గ్రామం నుంచి కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని యురేనియంలో ఉద్యోగం చేస్తున్న యూనియన్ చైర్మన్ బొగ్గుల సుగునాద రెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో కౌన్సిలర్‌గా పోటీ చేసేందుకు మా కుటుంబ తరఫున సిద్ధంగా ఉన్నామన్నారు.

## కాఫీ హౌస్ నుఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని వీరారెడ్డి కాలేజీ సమీపంలోనిబ్యాంక్ ఆఫ్ బరోడా పక్కన ఉన్న కాఫీ హౌస్ ను మంగళవారం సాయంత్రంఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి. తనఖీలో భాగంగా సదరు షాపు నందు తయారు చేయు కేంద్రంలోని వంట నూనెలు పాత్రలను పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కాఫీ హౌస్ షాపుకు వచ్చే వినియోగదారులకు చేయు వంట పదార్థాల తయారీలో వాడిన నూనె మళ్ళీ వాడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఫ్రెష్ వంటనూనె మరియు తాజా పదార్థాలు వాడటం గమనించి సదరు షాప్ యజమాని సుబ్బారెడ్డి గారిని ఘనంగా సన్మానించారు.

## సంక్షేమమే లక్ష్యంగా చేతివృత్తిదారులందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలి


### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు




**గోపవరం, మేజర్‌న్యూస్ :** చేతి వృత్తుల పరిరక్షణ, సామాజిక భద్రత, సంక్షేమమే లక్ష్యంగా చేతి వృత్తి దారులందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని చేతి వృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం బద్వేల్ పట్టణంలో చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి వి. భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమాఖ్య కడప జిల్లా విస్తృత సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన చేతి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు మాట్లాడుతూ తరతరాలుగా ఎంతో వృత్తిని పుణ్యంతో సమాజానికి సేవలందిస్తున్న చేతి వృత్తి దారులు నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక పారిశ్రామిక విధానాల వల్ల సాంప్రదాయ చేతివృత్తి దారులు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ లేక చేతి వృత్తిదారులు దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారు. మారిన సాంకేతిక యంత్ర పరికరాలు మార్కెట్లోకి రావడంతో ఆ పరికరాలను కొనుగోలు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకరించకపోవడం వల్ల సాంప్రదాయ పరికరాలతో వృత్తులు చేస్తున్న చేతి దారులు నేడు పోటీలో నిలదొక్క లేకపోతున్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల ముందు విశ్వకర్మ యోజన పథకం పేరుతో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సూపర్ సిక్స్ వాగ్దానాల అమలు పేరుతో పేదలకు, చేతి వృత్తి దారులకు ఏమాత్రం అమలు కావడం లేదు.మరొకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో ఉన్న వనరులను కార్పొరేట్ కంపెనిలకు అప్పగిస్తూ అనుసరిస్తున్న విధానాల వల్ల డబ్బున్న కార్పొరేట్ శక్తులు సంప్రదాయ చేతి వృత్తిల్లోకి ప్రవేశించి ఎన్నో తరాలుగా చేస్తున్న వృత్తులను కబలిస్తున్నారు చేతి వృత్తిదారులు నేడు మార్కెట్లో నిలబడలేక అర్ధాకాలి తో ఆకలి చావులతో జీవిస్తున్నారు. అనేకమందివృత్తులను వదలి ఇతర వ్యాపకాల్లోకి వెళ్తూ వలసలు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను అమలుతో పాటు చేతి వృత్తి దారులందరూ తమ సొంత కాళ్లపై నిలబడి ఆత్మగౌరవంతో జీవించేందుకు ఐక్యమై చేతివృత్తిదారులందరూ ఐక్యంగా ఉధృతమైన పోరాటాలు చేయడం ద్వారానే తమ సమస్యలనుపరిష్కరించుకోగలరని తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ నిరంతరం ఎంతో వృత్తి నైపుణ్యంతో శ్రమతో సమాజానికి సేవలందిస్తూ సంపదను సృష్టిస్తున్న చేతి దారులకు, శ్రమజీవులకు పంచకుండా కార్పొరేట్ కంపెనీల లాభాలే లక్ష్యంగా దేశంలో ఉన్న వనరులన్నీ కారు చౌకగా అప్పజెప్తున్నారు. మరొకవైపు మార్కెట్లో నిలబడలేని చేతివృత్తి దారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిపిఐ పార్టీచేతి వృత్తి దారులు చేసే పోరాటాలకు అండగా నిలబడుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి వి. వీరశేఖర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా చేతి వృత్తి దారులందరూ సమగ్రంగా తమ సమస్యల పరిష్కారానికి చర్చించుకుని పోరాటాలకు రూపకల్పన చేసుకుని సన్నద్ధం కావాలని పోరాటాల్లో చేతి వృత్తిదారులందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, క్షవర వృత్తిదారుల సంఘం నాయకుడు కోడూరు కేశవ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కన్వీనర్ వెంకటరాముడు, రజకవృత్తారుల సంఘం నాయకుడు పొంగూరు నాగరాజు, తదితర చేతి వృత్తి దారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీలో ప్రతిభావంతులకు పెద్దపీట

### మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిభావంతులకు పెద్దపీట వేస్తుందని మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామి రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం పూర్వ సభ్యులు, రాయలసీమ కథా సాహిత్య పరిశోధకులు డా. తవ్వా వెంకటయ్యను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా తవ్వా వెంకటయ్య తన గురువు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డితో కలిసి శెట్టిపల్లె రఘురామి రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నిజాయితీ,నిబద్ధత శ్రమించే గుణం ఉన్న ప్రతిభావంతులైన కార్యకర్తలకు పార్టీలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఖాజీపేట మండలం తవ్వారుపల్లెకు చెందిన తవ్వా వెంకటయ్య రాయలసీమ కథా సాహిత్యం పరిశోధనతో పాటు అనేక పుస్తకాలు రచించారని గత సంవత్సరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జీవిత చరిత్రను “ఓ ధీరుడి పయనం” పేరుతో పుస్తకంగా రాసి ప్రచురించారన్నారు. ఏ విషయానైనా అనర్గళంగా మాట్లాడుతూ, మంచి రచనా శైలిని వంట పట్టించుకున్న తవ్వా వెంకటయ్యను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక భాగంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించబడడం శుభపరిణామమన్నారు. అందుకు వెంకటయ్య అన్నివిధాలా అర్హుడన్నారు. తవ్వా వెంకటయ్యను సాహిత్య, సాంస్కృతిక, రాజకీయ రంగాల్లో తీర్చిదిద్దుతున్న ఆయన గురువు, వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, యోగి వేమన విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అభినందనీయుడన్నారు. వీరిద్దరూ మన నియోజకవర్గ వాసులు కావడం గర్వకారణం అన్నాడు. ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలను ఎంతగానో అభిమానించి ఆదరించే రఘురామిరెడ్డి అంటే తమకెంతో ఇష్టమని ఆయన గెలుపు కోసం శ్రమిస్తామన్నారు.వైకాఊఖాజీపేట మండల అధ్యక్షులు దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి మాట్లాడుతూ వెంకటయ్య,మూల మల్లికార్జున రెడ్డిలు ఖాజీపేట మండలంలో సాహిత్యం ద్వారా గొప్ప పేరు సాధించారని వారి ద్వారా మండల ఖ్యాతి దశ దిశల వ్యాపిస్తుందన్నారు. వెంకటయ్య రాజకీయంగా బాగా పనిచేసి రాష్ట్రస్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి మాట్లాడుతూ నేటి యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. తవ్వా వెంకటయ్య అత్యంత చురుకుగా ,చొరవగాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శ్రమిస్తాడని ఆశిస్తున్నానన్నారు. తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ తనను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, అందుకు కృషి చేసిన కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి కి, వైయస్సార్ జిల్లా వకాపా జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి కి , తమ అభిమాన నాయకుడు శెట్టిపల్లె రఘురామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజేష్, ఓబులేసు ,ఆల్ ఫ్రైడ్ పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు యువరత్నం - కడప వాల్ సాద్ ఇర్ఫాన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నవంబర్ 29 నుండి 1 డిసెంబర్ వరకు గుంటూరులో జరిగిన రాష్ట్ర ఎస్.జి.ఎఫ్ అం డర్–14 అంతరజిల్లా క్రికెట్ పోటీల్లో ప్రొద్దుటూరుకు చెందిన యువ క్రికెటర్ సాద్ ఇర్ఫాన్ మరోసారి సత్తా చాటాడు. గౌతమ్ స్కూల్లో 8వ తరగతి చదువు తున్న సాద్ వరుసగా రెండోసారి నేషనల్ స్థాయిలో ఆడే అవకాశం సాధించడం గర్వకారణం. ఈసారి నేషనల్ టీమ్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు కూడా దక్కించుకున్నాడు. ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా దిగిన సాద్ టోర్నమెంట్లో 135 స్ట్రైక్ రేట్‌తో, 125 పరుగుల సగటుతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. చాలా మ్యాచ్‌ల్లో నాట్ అవుట్గా నిలిచి టీంను విజయం వైపు నడిపించాడు. ఒకే ఒక్క మ్యాచ్‌లో చివరి బంతిలో సిక్స్ కొట్టబోయి క్యాచ్ అవుట్ అయ్యాడు అంతే. “ఇతను రాణించగలడా?” అని సందేహం ఉన్న కొంత మందికి.. తన బ్యాట్ తో సమాధానం చెప్పిన యువ క్రికెటర్. బ్యాటింగ్‌తో పాటుగా బౌలింగ్‌లో కూడా దుమ్ము దులిపాడు. 4 వికెట్లు తీసి, ఓవర్‌కు 3.8 ఎకానమీ రేట్‌తో ప్రత్యర్థుల స్కోరును అడ్డుకున్నాడు. అతడి టెక్నికల్ గేమ్ రాహుల్ ద్రావిడ్, సంజయ్ మాం జ్రేకర్ ఆటను గుర్తు చేస్తుందని కోచింగ్ స్టాఫ్, నిర్వాహకులు, ప్రేక్షకులు ప్రశంసించారు. ప్రొద్దుటూరులోని బిఎస్ అకాడమీకి చెందిన కోచ్‌లు సయ్యద్ అహ్మద్, సయ్యద్ నస్ర పర్యవేక్షణలో రోజుకు 8 గంటల కఠిన శిక్షణతో ముందుకు సాగుతున్నాడు సాద్. తండ్రి ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా, తల్లి మోనా అందిస్తున్న ప్రోత్సాహం అతడి అడుగులకు బలం ఇస్తోంది. రాబోయే నెల రాజస్థాన్‌లో జరుగనున్న నేషనల్స్‌లో కూడా ఈ కుర్రాడు రాణిస్తే ఎస్.జి.ఎఫ్ ఇంటర్నేషనల్ ఆడే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. క్రీడాభిమానులు సాద్ ఇర్ఫాన్ భవిష్యత్తు ఇంకా మరింత వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నారు. తన ఆటతో అంచలంచలుగా ఎదుగుతున్న సాద్ ఇర్ఫాన్ టీం ఇండియాలో ఆడి ప్రొద్దుటూరుకు మంచి పేరు తీసుకురావాలని అందరు కోరుకుంటున్నారు.